18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలపై సమీక్ష

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 21వతేదీ నుంచి మార్చి 6 వతేదీ వరకు జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి శ్రీకాళ హస్తి డివిజన్ వివిధ శాఖలు అధికారులతో దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఆర్డిఓ, డీఎస్పీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో జరిగిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించి వారు చేపట్టవలసిన పనులు పై సమీక్ష సమావేశం జరిపారు. పనులపై ఇప్పటి వరకు జరిగిన పనులను చర్చించి. చేయవలసిన పనులపై ఆదేశాలు జారీ చేశారు. ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలక్కుండా వివిధ శాఖల అధికారులతో సమా వేశాన్ని నిర్వహించి. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిం చాలని అధికారులకు సూచ నలు జారీచేశారు.



# పోలీసుల లీలలపై..
# అంతా గప్‌చిప్



- దందాల్లో వారిదే ప్రధాన పాత్ర
- తిలా పాపం..తలా పిడికెడు
- నేరగాళ్లకు అనుచరులుగా జీడీ పోలీసులు
- అక్రమాలపై స్పందించని అధికారులు
- సీఐడీ అధికారులు గప్‌చిప్

**గూడూరు, మేజర్‌న్యూస్:** కోట్లాది రూపాయల అక్రమ వసూళ్లు వెలుగు చూస్తున్నా.. వీరి దన్నుతో పెట్రేగి పోతున్న నేరగాళ్లు...బాధితుల ఆందోళన చెందుతున్నా...అన్నింటా పోలీసులే ప్రధాన పాత్ర కావడం.... ఉన్నతాధి కారులు ప్రేక్షక పాత్రపై సర్వత్రా విమర్శలు. గూడూరు డివిజన్‌లో సంచలనం కలిగిస్తున్న పలు సంఘటనలపై పోలీసుల వ్యవహార శైలి అనుమానాలకు తావిస్తోంది. పోలీసుల తీరుపై ప్రసార మాధ్యమాల్లో తామర తుంపరులుగా కథనాలు వస్తున్నా ఎక్కడి వారక్కడ గప్..చిప్ అన్నట్లు తయారైంది. ఈ డివిజన్‌కు వచ్చేందుకు పోలీసులు ఎంత వరకైనా దిగజారుతారంటే అతిశ యోక్తి కాదు. దీంతో వాళ్ల కనుసన్నల్లో పని చేస్తున్నట్లు నటిస్తూ తమ పబ్బం గడుపుకునేందుకు వసూళ్లకు దిగి హత్యలు...జూదం...అక్రమ రవాణ... వ్యభిచారం అన్నింటా వీళ్ల ప్రమేయం వెలుగు చూస్తున్నా ఉన్నతాధికారుల మౌనంతో పోలీసుల పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గూడూరు పరిధిలో నేర సామ్రాజ్యం పోలీసుల కనుసన్నల్లోనే సాగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలోని నాంచారంపేట, వాకాడు, చిల్ల కూరు మండలాల పరిధిలో జరిగిన హత్య సంఘటనల్లో నిందితులకు పోలీసులు వత్తాసు పలుకు తున్నట్లు వారి పట్ల వ్యవహరించిన తీరుతో ఆరోపణలు ఉన్నాయి. చిల్లకూరు మండలంలో ఒక కేసులో ఉన్నదీ... లేనిదీ సృష్టించి అలజడి చేస్తే మరో కేసులో అంతా గప్ చిప్ అన్నట్లు కేసు పెట్టింది. వచ్చింది తెలియకుండా కథ నడిపించి తమకు తామే సెహబాష్ అనిపించు కోవడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా అగ్రి గోల్డ్ సంస్థ వ్యవహారం సంచలనం కలిగిస్తే ఇక్కడ అక్రమాలపై చీమ కుట్టినట్లు కూడ లేక పోవడం విశేషం. గూడూరు నియోజకవర్గ పరిధిలోని ఓడూరు రెవెన్యూ ఎగువరాజుపాళెం గ్రామంలో ఆ సంస్థకు చెందిన దాదాపు ఐదు వందల ఎకరాల భూములు సిఐడి ఆధీనంలో ఉన్నాయి. ఈ భూముల్లో విలువైన ఎర్ర చందనం, మామిడి, బత్తాయి, జామాయిల్(యూకలిప్టస్) వృక్షాలతోపాటు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన క్వార్ట్జ్ ఖనిజ సంపద ఉంది. సిఐడి ఆధీనంలోకి తీసుకున్నతర్వాత ఈ భూముల్లో అక్రమార్కులు ఖనిజం సంపదైన క్వార్ట్జ్‌ను కొల్లగొట్టినా స్పందించక పోవడం విశేషం. స్థానిక రెవెన్యూ అధికారులు ఖనిజ నిల్వలు స్వాధీనం చేసుకున్నా సిఐడి పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించినట్లు

మిగతా 8లో

## పనితీరు, సేవకు పట్టం కట్టిన కేంద్ర ప్రభుత్వం

- జాతీయ కమిటీల్లో సభ్యునిగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు అరుదైన అవకాశం
- ఎంపీ దగ్గుమళ్ళకు సర్వత్రా హర్షం



వివరాలు 8లో

## రహదారి భద్రతా నిబంధనలను పాటించాలి

- డ్రైవింగ్ చేసేటప్పుడు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని తమ విలువైన ప్రాణాలను కాపాడుకుంటూ బాధ్యత గల పౌరుడిగా మెలగాలి
- జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్
- రహదారి ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రహదారి భద్రతా నిబంధన లను ప్రజలు, యువత, వాహన చోదకులు ప్రతి ఒక్కరూ పాటిం చి రహదారి మరణాలను తగ్గించి ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేప్పుడు తమ కుటుంబ సభ్యులను దృష్టి లో పెట్టుకొని తమ విలువైన ప్రాణాలను కాపాడుకుంటూ బాధ్యత గల పౌరుడిగా మెలగాల ని జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 36వ జాతీయ రహదారి మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెసి సంబంధితరవాణా, పోలీస్, ప్రజా రవాణా శాఖ అధికారులతో, పలువురు డ్రైవర్లు, యువతతో కలిసి పాల్గొన్నారు. జెసి మాట్లాడుతూ రహదారి భద్రతా నిబంధనలను ప్రజలు, యువత, వాహన చోదకులు ప్రతి ఒక్కరూ పాటించి రహదారి మరణాలను తగ్గించి ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేప్పుడు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని తమ విలువైన ప్రాణాలను కాపాడుకుంటూ బాధ్యత గల పౌరుడిగా మెలగాలన్నారు. ఈ మధ్య కాలంలో రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దానికి వాహన చోదకులు రహదా రి భద్రతా నిబంధనలను ఉల్లంఘించడం కారణమని తెలిపారు. మితిమీరిన వేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటిం చక పోవడం తదితరాలు కూడా ఒక కారణమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రహదారి ప్రమాదాల నివార ణకు అనేక అవగాహన కార్యక్రమాలు, చట్టాలు చేసి అమలు చేస్తున్నప్పటికీ డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వలన ఎంతో మంది అమాయకుల ప్రాణాలు



మిగతా 2లో



## పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే ఆరణి స్వాగతం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** షష్ఠి షణ్ముఖ యాత్రలో జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం తిరుత్తణికి చేరుకోగా ఆయనకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సాదర స్వాగతం పలికా రు. అనంతరం ఇద్దరూ కలిసి సుబ్రమణ్యం స్వామి ఆలయం కు చేరుకోగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుత్తణి ఆలయం లో పూజలతో షష్ఠి షణ్ముఖ యాత్ర ముగిసింది. దీనితో పవన్ కళ్యాణ్ విజయవాడకి బయలుదేరి వెళ్లారు. ఈ పూజల్లో పవన్ కళ్యాణ్ తనయుడు అకిరా నందన్, టిటిడి బోర్డు మెంబర్ ఆనంద్ సాయి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బాబ్జీ పాల్గొన్నారు.

## ఆదిత్యాది నవగ్రహ మహా కుంభాభిషేక పూజలు



**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు మండల పరిధిలోని కాశీపురం గ్రామంలో వెలసిన శ్రీ వరసిద్ది వినాయక స్వామి ఆలయంలో గత నాలుగు రోజులుగా ఆదిత్యాది నవగ్రహ మహా కుంభాభిషేక పూజలు గత నాలుగు రోజులు అత్యం వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా శనివారం సింగరాజు బాలసుబ్రవ ఎణ్యం శాస్త్రీ చండి కాంబికా పీఠం శ్రీకాళహస్తిచే యాగమండప దేవత పూజలు, మూలవ ఎంత్రజపం, మంత్ర హెూమం, వేద పారాయణం, నవగ్రహ జపం, దీక్షా హెూమం, మహాస్నపన కలశ స్థాపన, అభిషేకాలు, అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకుడు రవిశేఖర్రెడ్డి, వేడుకలు నిర్వాహకులు చెన్నైలో స్థిరపడిన గ్రామ పెద్దలు వెంకటరత్నం, శివరామయ్య, చంద్రశేఖర్బాబు, నాగేశ్వరరావు, బాలు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో భార్యను హతమార్చిన భర్త



**శాంతిపురం, మేజర్న్యూస్:** శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ మాదనపల్లి గ్రామానికి చెందిన మునస్వామి అనే వ్యక్తి మద్యం మత్తులో తన భార్య మంగమ్మ తలపై రాడ్డుతో దాడి చేసి చంపాడు. గ్రామస్తుల కథనం మేరకు మద్యానికి భార్య మంగమ్మ డబ్బులు ఇవ్వలేదనే భర్త మునుస్వామి శుక్రవారం రాత్రి రాడ్డుతో దాడి చేసి భార్యను హతమార్చినట్లు సమాచారం. మృతురాలి సోదరుడు ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదుచేశారు. మంగమ్మ మృతికి కారణమైన మునుస్వామిని కఠినంగా శిక్షించాలని మృతురాలి కుటుంబ సభ్యులు కోరారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాట్టు నిందితుడు మునుస్వామిని అరెస్టు చేసి నట్టు రాళ్ళబూదుగూరు పోలీసులు తెలిపారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్‌కు చల్లా బాబు నివాళులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సుగాలమిట్ట నందు గిరిజనుల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం పుంగనూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల రామచంద్రారెడ్డి నివాళులర్పించారు ఆయన మాట్లాడుతూసంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం. తన పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని. దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త శ్రీ సేవాలాల్ మహరాజ్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధు రెడ్డి సివిరెడ్డి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్,రాంబాబు ,హరి, మహేంద్ర, వడ్డెర సంఘ అధ్యక్షుడు సుబ్రమణ్యం భీంగనపల్లి మాజీ సర్పంచ్ రమణ బాలాజీ నాయక్ హరి నాయక్ రాంపల్లి కృష్ణ పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



**తొట్టంబేడు, మేజర్న్యూస్:** తొట్టంబేడు మండలం రౌతు సూరమాల పంచాయితీలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని తొట్టంబేడు ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తొట్టంబేడు మండలం రౌతు సూరమాల పంచాయతీ పరిధిలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సురేంద్రనాథ్ హాజరయ్యారు. ఈ రెండు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ప్రజలు ఇందుకు సహకరించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి





(మొదటిపేజీ తరువాయి)

గాల్లో కలిసిపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పక ధరించాలని, అలాగే ఇతర వాహనాలు వాడేటప్పుడు సీట్ బెల్ట్ తప్పక వాడాలని కోరారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పాట్ హెూల్ ఫ్రీ గా మన రాష్ట్రాన్ని తీర్చి దిద్దేలా పలు చర్యలు చేపట్టారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో మన జిల్లాలో పలు జాతీయ రహదారులు బాగా తయారు అవుతున్నాయన్నారు. సమాజంలోని పలు సెక్టార్ వారిని భాగస్వామ్యులు చేసి వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నెల పాటు అనేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు రవాణా, పోలీస్, ప్రజా రవాణా, విద్యా శాఖ తదితర శాఖల వారిని అభినందించారు. ప్రతి నెలా రహదారి భద్రతా సమావేశాలు నిర్వహిస్తున్నామని, బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు సమీక్షించి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ప్రధాన శీర్షికగా రహదారి భద్రత ప్రచారం – శ్రద్ధ వహించండి”లి అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తదనుగుణంగా రహదారి భద్రతపై పలు రకాల వాహనదారులకు మరియు కాలేజీ విద్యార్థులకు మోటార్ వాహనాల నిబంధనల అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్రచారం చేసామని తెలిపారు. మోటార్ వాహన చట్టం 1988 నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, ఒక నెలలో సుమారు 100 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, పలు తనిఖీలు, పాఠశాలలలో, కళాశాలలలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమాలు, పలు వక్తృత్వ వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు. ఎన్హెచ్ఏఐ, రవాణా శాఖ కలిసి బ్లాక్ స్పాట్ లపై తనిఖీ లు చేసి సమీక్షించి పలు చర్యలు తీసుకున్నామని, ఐరాడ్‌పై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టామని, రహదారి ప్రమాదాల నివారణకు ముఖ్యంగా శ్రద్ధ, జాగ్రత్త, అప్రమత్తత డ్రైవర్లకు అవసరం అని, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవర్లకు కంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మాజీ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ అధికారి ఆదినారాయణ ప్రస్తుతం రహదారి భద్రతా అంశాలపై శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ చూస్తున్నామని తెలుపుతూ మోటర్ వాహనాల నిబంధనలకు సంబంధించి హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించే ఆవశ్యకతను, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం, అధిక బరువు తీసుకెళ్లటం, అతివేగంగా వెళ్లడం వలన నష్టాలు అనే పలు అంశాలపై అవగాహన కల్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రమాద రహిత డ్రైవింగ్ చేయడమే ప్రధాన లక్ష్యంగా డ్రైవర్లు ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే గోల్డెన్ హవర్ నందు రహదారి ప్రమాద బాధితుల్ని ఆసుపత్రిలో చేర్చితే చేర్చిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ. 5వేలు ప్రోత్సాహకం ఇస్తుందని, వారు ఎలాంటి కోర్టులకు తిరగాల్సిన అవసరం ఉండదని, కాబట్టి రోడ్డు ప్రమాద బాధితులకు అండగా గోల్డెన్ అవర్ నందు రహదారి ప్రమాద బాధితులను ఆసుపత్రిలో చేర్పించాలని కోరారు. అనంతరం జెసి చేతుల మీదుగా రవాణా శాఖ వారు నిర్వహించిన పలు పోటీలలో నెగ్గిన పాఠశాలల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు, ఉత్తమ డ్రైవర్లకు, ట్రావెల్స్ వారికి పలువురికి మోమెంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పీ, ఆర్టీసీ ఆర్ఎమ్ నరసింహులు, రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, వెంకటరమణ నాయక్, ఆంజనేయ వర్మ, రోడ్ సేఫ్టీ లాయర్ నిపుణులు బాలాజీ, పరిపాలన అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లు అవసరం



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరమని వెదురుకుప్పం జడ్పిటిసి సభ్యులు చలం పాల్యం సుకుమార్ అన్నారు. మండలంలోని మాంబేడు పంచాయతీలో శనివారం ఆయన చెట్లు నాటి నీరు పోసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పంచాయతీ పరిధిలో చెట్లు నాటి పెంచవలసిన బాధ్యతను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం




**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్:** ప్రజా సంక్షేమమే ప్రథమ ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. శనివారం చిత్తూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌లు మాట్లాడుతూ శుక్రవారం చిత్తూరు నియోజకవర్గం వైసిపి పార్టీ ఇంచార్జ్ విజయానంద రెడ్డి పత్రికా ముఖంగా మాట్లాడుతూ నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుల లాక్కున్నారని పచ్చి అబద్ధాలు మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకోకుండా నోటికొచ్చినట్లు మాట్లాడడం విజయానంద రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. మా అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలతో కూడిన తెలుగుదేశం పార్టీ ఆదర్శవంతమైన ప్రభుత్వ సుపరిపాలన అందించే నాయకుడు ప్రభుత్వ భూములు లాక్కునే సంస్థ, సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదని, చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఫిషరీస్ శాఖకు సంబంధించిన ప్రభుత్వ స్థలములో అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ ప్రజలకు ప్రయాణికులు రక్షణ లేకుండా ఆ ప్రాంతం అంతా దుర్గంధపూరితంగా నిరుపయోగంగా ఉన్న ఆ భూమిని ఒక ఎకరా స్థలమును 33 సంవత్సరములకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లీజు సొమ్మును ప్రభుత్వానికి చెల్లించి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ స్థలములో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మించాలని నిర్ణయించడం జరిగినది ని ఈ స్థలం ఏ ఒక్క వ్యక్తి ఆక్రమించుకోలేదని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మించి తద్వారా ప్రజలకు సేవ చేసేందుకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఇరువారం సమీపంలో గల ఓ దళిత మహిళ మాజీ కార్పొరేటర్ స్వాధీన అనుభవంలో ఉన్న స్థలమును వైసిపి పార్టీ కార్యాలయం నిర్మించుటకు వైసిపి నాయకులు లాక్కోవడం నిజం కాదా మీకు చిత్తశుద్ధి ఉంటే దీనిపైన బహిరంగంగా ప్రజలకు సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. కావున వైసీపీ నాయకులు నోటికొచ్చినట్లు తెలుగుదేశం పార్టీని విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోపాల్ పాల్గొన్నారు.

## పట్టణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పురపాలక సంఘం పరిధిలోని మాళవ్యనగర్ ప్రాంతంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమం నిరన్వహించారు. శనివారం తెలుగుదేశం తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య ఆద్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ పేరు మీద పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుపరచడం, పారిశుధ్యం మీద ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలను నాయకులను అధికారులు భాగస్వామ్యం చేయడంలో భాగంగా గూడూరు పట్టణంలోని 15, 16 సచివాలయల పరిధిలోని ఇందిరా నగర్, జానకిరామ్‌పేటలో రోడ్లు శుభ్రపరచడం కాలువలు తీయడం, ఇంటింటికి తిరిగి అవగాహనా కాల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు రుద్రారాజు సుధాకర్ రాజు, మురళినాయుడు, మునగాల చక్రవర్తి,కోసూరు కృష్ణ, రామచంద్రయ్య, లాలు ప్రసాద్ యాదవ్, జీవన్, యస్వంత్, సచివాలయం అడ్మిన్ సెక్రటరీ లు, రాములు, శ్రీనివాస్ యాదవ్, సానిటరీ సెక్రటరీ పోలయ్య, సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.



## వన వేణుగోపాలస్వామికి పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వచ్ఛ ఆంధ్ర

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొన్నా సుబ్రహ్మణ్య స్వామి మాజీ .చైర్మన్. రవి యాదవ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి టౌన్‌పార్టీ ప్రెసిడెంట్ జగన్నాథం టిడిపి నాయకులు దిలీప్ కుమార్‌ఆలయ అర్చకులు హరి స్వామి ఆలయ సిబ్బంది బాలయ్య పాల్గొన్నారు.



## ఘనంగా వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్

**తిరుపతి రెవెన్యూ/ తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** 2025 వరల్డ్‌అచీవర్స్ కాన్వకేషన్ ఘనంగా నిర్వహించారు. వివిధ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికీ పట్టాలు పంపిణీ చేశారు. తిరుపతి కౌటిల్య ఇన్స్టిట్యూషన్ లో ఫెన్సింగ్ గేమ్ జాతీయస్థాయి పోటీలలో 7వ సారి ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ కోటాలో సీటు సాధించి అపోలో మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న కలకట నితిన్‌ను అత్యున్నత పురస్కారం అందుకు న్నారు. ప్రాంతీయ, రాష్ట్ర, జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పలు అవార్డులు సాధించడం జరిగింది. తిరుపతిలో నిర్వహించిన వరల్డ్ అచ్చివర్స్ కన్వకేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తుడా సెక్రటరీ డా. జి. వెంకట నారాయణ మాట్లాడుతూ యువత ప్రపంచ విజేతలుగా నిలవాలని ఆకాక్షించారు. అకాడమీ తరపున 10 మందికి వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్‌ను అందించారు. కార్యక్రమం లో రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, డా విజయ కుమార్, డా. శ్రీరాములు, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య, బాషా పాల్గొన్నారు.



## పరుశురామేశ్వరాయానికి టీవీ విరాళం

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** పరుశురామేశ్వర స్వామి దర్శనంకు ప్రముఖ టీవీ షో రూం సోనీవిజన్ అధినేత భాస్కర్‌మూర్తి సతీమణి, ఉష గుడిమల్లం పరుశురామేశ్వరాలయం సందర్శించారు. స్వామి యొక్క విశిష్టత తెలుసుకొని ఆలయంకు 55 ఇంచుల కలర్ టీవీ విరాళంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు తిరుత్తనికి చెందిన జయలక్ష్మి మూడవ వర్ధంతి సందర్భంగా అతని భర్త కరుణాకర్, రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు లోకేంద్రబాబు, ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.



## విద్యా ఉపకరణాలు ఉపకరణాలు పంపిణీ



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు విద్య ఉపకరణాలు పంపిణీ చేశారు. శనివారం బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కుటుంబసభ్యుడు శనగ మౌలి కుమారుడు మాస్టర్ శనగ లోక్షిత్ జన్మదినోత్సవం పురస్కరించుకుని అసోసియేషన్ ఆధ్వర్యం లో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ, తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డిలు విచ్చేసి బాలికలకు విద్యాఉపకరణాలు, స్వీట్స్ అందజేశారు. జిల్లా స్థాయిలో చెన్నూరు ఉన్నత పాఠశాలబాలికలు మంచి మార్కులు సాధించి ప్రతిభను చాటుకోవాలని మట్టం శ్రావణి కోరారు. నిరుపేదల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానన్నారు. రూరల్ ఎస్ఐ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. బాలికా సంరక్షణ చట్టాలపై అవగాహనతో మెలగాలన్నారు. చెన్నూరు బాలికల పాఠశాల నుంచి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు తాను ప్రత్యేకంగా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని ప్రకటించారు. అనంతరం గూడూరులోని సాయిరాం చారిటీస్‌లో నిరాశ్రయులకు బియ్యం, పప్పులు, సబ్బులు, పేస్ట్‌లు తదితర ఫల సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సాగునీటి సహకార సంఘం అధ్యక్షులు హేమకుమార్ రెడ్డి, బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆత్మకూరు సురేష్, బూదూరు గోపీ అసోసియేషన్ గౌరవ సలహాదారు ఉడతా శరత్ యాదవ్ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు వినోద్, మల్లి, నరసింహారావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మీ, ఉషారాణి, శైలజ, షాజీదా, కవిత, వీణా, అనీష, కల్పనా కుమారి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే విద్యార్థులకు మానసికోల్లాసం




**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని టీఎంఆర్ విద్యాసంస్థల అధినేత మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం టిఎంఆర్ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు,శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి దోహద పడుతుందన్నారు. విద్యార్థులకు వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నీకాయిట్ పలు రకాల ఆటలను నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఆటలపై మక్కువతో రాణించాలన్నారు. జరగనున్న పబ్లిక్ పరీక్షల్లోనూ మంచి ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రహంతుల్లా, మేనేజర్ ఆశా శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర సాధనలో మేము సైతం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్సైజ్ కార్యాలయ, సర్కిల్ కార్యాలయం పంచాయతీ కార్యాలయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ భాగస్వామ్యంతో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని



నిర్వహించారు. పరిపాలనాధికారి విద్యావతి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులు రెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని. ప్రతినెల మూడవ శనివారం విధిగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరి చేత పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తడి, పొడి మరియు ప్రమాదకరమైన చెత్తను విడదీసేందుకు మూడు డస్ట్ బిన్‌లను ఉంచారు. చెత్త నుండి కంపోస్ట్ ఎరువును ఎలా తయారు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు సిఎన్ లతా, సుబ్బారావు, హరిబాబు, బాబు, సరిత, ఈశ్వర రెడ్డి, విశ్వనాథ రెడ్డి, జోగి ప్రసాద్ ఆఫీసు సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి రైతు డిజిటల్ గుర్తింపు కార్డులు తీసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో లబ్ధికి ప్రతి రైతు డిజిటల్ గుర్తింపు కార్డు పొందాలని తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు రైతులకు సూచించారు. శనివారం శ్రీకాళహస్తి మండలం రాచగున్నెరి పంచాయతీలో రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డు నమోదుకు కావాల్సింది రైతు పాస్ పుస్తకం ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్, తీసుకుని మండలంలో రైతులందరూ రైతు సేవ కేంద్రంలో డిజిటల్ గుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాలన్నారు. ఈ రైతు విశిష్ట గుర్తింపు కార్డు ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలు సబ్సిడీ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇతర వ్యవసాయ సంబంధిత పథకాలు పొందటానికి వీలవుతుంది అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, ఏవో సూర్యప్రకాష్ రెడ్డి, వివిఏ పావని, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే

## సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి శనివారం ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్లో ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఎమ్మెల్యేతో తమ సమస్యలు చెప్పుకోవడానికి భారీగా నియోజకవర్గ ప్రజలు తరలివచ్చారు. ప్రజలు అందించిన వినతి పత్రాలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి శనివారం ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా రెవెన్యూ పరిధిలో భూ సంబంధిత సమస్యలు, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాలు, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలపై ప్రజలకు ఇచ్చే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటారన్నారు. రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పనులను నిధులు అందుబాటును బట్టి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు, ఇతర సమావేశాలు ఉన్న సమయంలో మరుసటి శనివారం ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. శనివారం నాటి కార్యక్రమంలో 64 వినతులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్, ట్రాన్స్‌కో, ఇతర శాఖలకు సంబంధించిన వినతులు ఎక్కువగా వచ్చాయి. కార్యక్రమంలో మేయర్ అముద, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, తహశీల్దార్లు చంద్రశేఖర్‌రెడ్డి, జయంతి, లోకేశ్వరీ, ఎంపీడీఓలు శివరాజ్, శ్రీనివాసులు, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కాంమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఈ క్రమంలోనే ప్రతి శనివారం టిడిపి కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహిస్తు న్నట్లు సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. శనివారం నాయుడుపేటలోని టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే విజయశ్రీ అధ్యక్షతన ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం టిడిపి కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే సౌలభ్యం ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే అర్జీలను, వినతులను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఓజిలి మండల అధ్యక్షుడు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు, సిరసం బెట్టి విజయ్ భాస్కర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, గున్నం సేవా ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, కుందాం మాజీ సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనుమూరు గోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలకు అపోలో హాస్పిటల్ చైర్మన్‌కి ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని తమిళనాడు అపోలో హాస్పిటల్ చైర్మన్ ప్రతాప్ రెడ్డిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం కలిశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు. గుడిమల్లం బ్రహ్మోత్సవాలుకు హాజరు కావాలని కోరారు. ప్రతాపరెడ్డికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆహ్వాన పత్రికను అందజేశారు.

# కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతికి శివయ్య బ్రహ్మోత్సవాలు ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఈనెల 21వతేదీ నుంచి జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి. దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్. మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను శనివారం అందించారు. స్వామీజీని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. వేద పండితులు. అర్చకులు పాల్గొన్నారు.



# పట్టాల పంపిణీలో పాల్గొన్న కోనేటి ఆదిమూలం

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో పట్టాల పంపిణీ మంజూర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యవేడునియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ పేద ప్రజలకు ఇల్లు లేనివారికి ఇళ్ల పట్టాలు ఇంటి స్థలాలు ఉన్నవారికి పొజిషన్ సర్టిఫికెట్ పేద ప్రజలకు అందే విధంగా అధికారుల సమక్షంలో మరియు కూటమి ప్రభుత్వ నాయకుల సమక్షంలో ప్రజలకి మంచి జరగాలి గ్రామ భవిష్యత్తు అభివృద్ధి చెందాలి అంటూ తెలిపారు. అధికారులకు ప్రజల సమక్షంలో కూటమి ప్రభుత్వ నాయకుల సమక్షంలో ప్రతి ఒక్కరికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి పేద ప్రజలకు అందించే విధంగా ప్రతి పేద ప్రజలకు ఇల్లు పట్టాలు ఏవిధంగా ఇది జరగాలంటే అధికారులు నాయకులు ఒకే తాటిపై నడిచి పరీక్షించి పేద ప్రజలకు మంచి చేస్తుంటే ఇటు ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది ప్రతి ఒక్కరూ గమనించవలసిన నాయకులు ప్రతినిధులు అధికార యంత్రాంగం సమైక్యంగా మండలాల్లో కూర్చొని నిర్ణయం తీసుకుంటే మండల భవిష్యత్తు బాగుంటది గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఎమ్మెల్యే మండల నాయకులు ఒకే తాటిపై నడిచినట్లయితే ఏడు మండలాలకు సంబంధించిన నాయకులకు శాసన సభ్యులు నేను ప్రజ లకు మంచి చేసినవారిగా ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉంటానన్నారు.



# ప్లాస్టిక్ వాడకం ఆపుదాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని దీనికి ప్రజలు సహకరించాలని కోరుతూ శనివారం పట్టణంలో బారీ ర్యాలీ చేశారు. కోగిలి జయరామిరెడ్డి సేవా సంస్థ మరియు రోటరీ క్లబ్ అద్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని ఆపుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో బారి ర్యాలీ చేయడం జరిగింది. బస్టాండ్ వద్ద సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు,అనంతరం పట్టణ పుర వీధులు గుండా ర్యాలీ చేస్తూ ఎమ్మెల్యే చేతులు మీదుగా వ్యాపారులకు ,ప్రజలకు గుడ్డ సంచులను పంచి పెట్టారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో టైని టాట్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ కవర్లు వద్దు గుడ్డ సంచులు ముద్దు, ప్లాస్టిక్ వాడకాన్ని ఆపుదాం పర్యావరణాన్ని కాపాడుకుందామంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి కోగిలి జయరామిరెడ్డి సేవా సంస్థ చైర్మన్ కోగిలి సురేష్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు తిరుమూరు సుధాకర్ రెడ్డి కలిసి రెవెన్యూ అధికారులకు మెమోరాండం సమర్పించారు. ర్యాలీలో మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, కమిషనర్ చిన్నయ్య, వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆకుతోట రమేష్, తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి, ఆరణి విజయ బాస్కర్ రెడ్డి, టైనీ టాట్స్ అదినేత వేనాటి ధనంజయరెడ్డి, అత్తిరాల కిరణ్ కుమార్, బెజవాడ విజయమ్మ, చిట్టేటి పెరుమాళ్, పచ్చవ మాధవ నాయుడు, రోటరీ క్లబ్ కార్యదర్శి రామకృష్ణ, కిషోర్, సేవా సంస్థకు చెందిన ఉదయ్ కుమార్, కృష్ణ రెడ్డి, రాజేష్, మహేష్, సురేష్ పాల్గొన్నారు.






## ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ ఉత్పత్తుల ప్రారంభం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆరడిగుంట పంచాయతీ లో నెలకొల్పిన ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ డీఐ పైపులు, పిటింగులు ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి అని ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ కంద శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లోని గార్ల, బన్స్ భా రియా తమిళనాడులోని ఎల్లాపూర్ ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాళహస్తి మరియు పుంగనూరులోని ఆరడిగుంట వద్ద గుంట వద్ద మా కంపెనీ యూనిట్లు ఉన్నాయన్నారు.

మా కంపెనీ సుమారు 8000 కోట్లు టర్న్ అవర్ కల్గి డీఐ పైప్ పరిశ్రమలలో అగ్రస్థానంలో ఉన్నాయన్నారు మేము 140 దేశాలకు పైపులను ఎగుమతి చేస్తున్నామన్నారు కొత్త ప్రాజెక్టుల్లో భాగంగా స్థానిక సంస్థలకు ఉపాధి అవకాశాలు సృష్టించడంతో పాటు ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం మద్దతుతో యూనిట్లను ఏర్పాటు చేయడానికి మేము పుంగనూరును ఎంచుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దొరై రాజ్ సీనియర్ జీఎం సేనాపతి పుంగనూరు ప్లాంట్ ఇంచార్జ్ నరేంద్ర చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం... విలువైన ప్రాణాలను కాపాడుకుందాం

**ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యేలు గురజాల, మురళీ మోహన్**

**రోడ్ సేఫ్టీపై యువతకు అవగాహన కల్పించిన ప్రజా ప్రతినిధులు**




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రతా నియమాలను పాటించి, విలువైన ప్రాణాలను కాపాడుకుందామని యువతకు సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సమావేశాలను శనివారం చిత్తూరు నియోజకవర్గంలోని మురకంబట్టు వద్ద ఉన్న ఎస్‌వి సెట్ కళాశాలలో నిర్వహించారు. ఈ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత అతిథులుగా హాజరై.., రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ ప్రమాదల వల్ల ఎన్నో కుటుంబాలు నష్ట పోయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లే ప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్సవాలకు శ్రీకారం చుట్టి, రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ విషయాన్ని యువత దృష్టిలో ఉంచుకొని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ.. రోడ్డు ప్రమాదాలకు దూరం కావాలని వారు సూచించారు. మన భద్రతే కుటుంబ భద్రత అని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి నిరంజన్ రెడ్డి, ఎస్‌వి సెట్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ ఆవరణం నందు ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ కార్యాలయం సిబ్బంది చేత రానున్న కాలంలో ప్రమాదకరమైన పదార్థాలు పెయింట్స్, ద్రావకాలు మోటర్ ఆయిలు, పాదరసం కలిగిన వ్యర్థాలు, పురుగు మందులు, కలుపు సంహారకాలు, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్లు టెలివిజన్ మొబైల్ ఫోన్, రిఫ్రిజిరేటర్ల భాగాలు, బ్యాటరీలు, మందు గుండు సామాగ్రి, కారు బ్యాటరీలు తదితరాలు ప్రమాదకరమైన వ్యర్థాలుగా ఎరుపు రంగు బుట్టలలోలి వేయాల్సి ఉంటుంది అని తెలిపారు. డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ దేవేందర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భారతి, సిపిఓ, డాక్టర్ బాలకృష్ణ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్, ఏ డి ల్యాండ్ అండ్ సర్వే, ఇతర శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## శివయ్య పండుగకు తమిళనాడు ముఖ్యమంత్రికి ఆహ్వానం

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్‌ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు, గుడిమల్లం బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన అధికారిక పత్రికను అందజేశారు.



## ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ సాధ్యం

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**చీపురు పట్టి రహదారులను శుభ్రం చేసిన ఎమ్మెల్యే విజయ శ్రీ**

**రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అడుగులు**

**ప్రజలంతా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**




**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబుఅడుగులువేస్తున్నట్లుప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యమనిప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యం, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ సాధ్యమవుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పార్కు వద్ద స్వచ్ఛ- ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లానిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చీపురు పట్టి రోడ్డును శుభ్రం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెలలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛందర వచ్చే దివాస్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలను శుభ్రపరచడమే కాకుండా వ్యర్థ పదార్థాలను చెత్త కుండీలలో వేసే విదంగా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రతి నెలా మూడో శనివారం విధిగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అలాగే నాయుడుపేట మున్సిపాలిటీ ప్లాస్టిక్ రహితం చేసేం దుకు అందరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత, ప్లాస్టిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు కొనసాగించాలన్నారు. అలాగే ఇళ్ల నుంచి తడి, పొడిచెత్తను సేకరించి, వర్మీ కంపోస్ట్‌కు వినియోగించాలన్నారు. బహిరంగ మల విసర్జనకు తావులేకుండా ప్రతి కుటుంబానికి మరుగు దొడ్లు సమకూర్చాలన్నారు.

**స్వచ్ఛత జీవనంలో భాగం కావాలి : కమిషనర్ షేక్.ఫజులుల్లా**

స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా పట్టణ ప్రజలకు తెలియజేశారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని కోరారు.పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ షేక్ .ఫజులుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణం బేరి వారి మండపం కమిటీ నిర్వాకం

**40 సంవత్సరాలు నుండి పాత కొయ్యలకు కట్లు కట్టి పందిళ్లు**




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బేరి వైశ్య కులాభిమానసభ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు గత 40 సంవత్సరాలుగా శ్రీకాళహస్తి బేరి వారి మండపం కమిటీ ఇరిగి పోయిన కొయ్యలకు కట్లు కట్టి వాడుతున్నారు. గతంలో బేరివారి మండపం వద్ద పందిళ్లు వేయడంతో విరిగిపోవడం జరిగింది. దీని ఫలితంగా 13 రోజులు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా విపరీతమైన రద్దీ ఉంటుంది. శ్రీకాళహస్తి పట్టణం బేరివారి మండపం వద్ద పందిళ్లు విరిగి పోతే వాహనదారులు పరిస్థితి ఏంది అని ఆప్రాంత ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. బేరివారి మండపం సంస్తకు లక్షలు రూపాయలు ఆదాయం ఉన్న పాత కొయ్యలనే వాడుతున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేసేటువంటి పందిళ్లు నాసిరకంగా ఉండడంతో పందిళ్లు ఎప్పుడు కూలుతాయని భక్తులు భయభ్రాంతుకు గురవుతున్నారు. ఆలనా పాలనా చూసుకునే శ్రీకాళహస్తి పట్టణం బేరివారి ట్రస్ట్ పట్టించు కోక పోవడంతో కొయ్యలు 40సంవత్సరాలుగా ఎండకి ఎండ. వానికు తడుస్తూ తుప్పు బట్టి చదళ్ళు పట్టి ఉన్నాయి వీటిని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉపయోగించాలని శ్రీకాళహస్తి బేరివారి మండపం ట్రస్ట్ ప్రయత్నించడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా దేవస్థానం వారు పట్టించుకుని బేరి వారి ట్రస్టు వారికి కొత్త కొయ్యలుతో కొత్త పందిళ్లు వేయాలని సూచించాలని భక్తులు కోరుతున్నారు.



## పెద్దపంజాణిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలలో భాగంగా శనివారం పెద్దపంజాణి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పంచాయతీ కార్యద ర్శులు, సచివాలయ సిబ్బంది నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. కార్యాలయాలను, పాఠశాలలను శుభ్రం చేసుకున్నారు. కార్యాలయ పరిసరాలు పాఠశాల పరిస రాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. రాయలపేట సర్పంచ్ అరుణ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులతో కలసి చేపట్టారు. అమ్మరాజుపల్లి ,లింగాపురం గ్రామ సచివాలయాలను శనివారం ఎంపీడీవో బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు, సర్వే వివరాలను సమీక్షించారు.



## ఆలయాల పరిరక్షణకు విరాళం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేన నియోజకవర్గ నాయకుడు ఎన్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.వేణు గోపాల్ రెడ్డి శనివారం పలు ఆలయాలకు విరాళాలు అంద జేశారు. చదళ్ల పంచాయతీ గొల్ల పల్లిలో వెలసిన భండన స్వామి సమేత అక్కదేవతల ఆలయానికి రూ.లక్ష విరాళంగా అందజేశా రు. బండ్లపల్లిలోని బోయకొండ గంగమ్మ విగ్రహం కోసం ఆలయ కమిటీ వారికి రూ. 35వేలు విరాళంగా ఇచ్చారు. ఆయన మాట్లాడు తూ హైందవ సాంప్రదాయ తరతరాల ఆస్తిగా సాగుతున్న ఆలయాల పరి రక్షణకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, నారాయణరెడ్డి , విరూపాక్ష, చిన్న రాయల్, నరేష్‌రాయల్, చైతన్యరాయల్, ఎన్విఆర్ ట్రస్ట్‌సభ్యులు పాల్గొన్నారు.



## రైతులకు విశిష్ట సంఖ్య కేటాయింపు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని జక్కిదన రైతు సేవా కేంద్రంలో రైతులకు మండల వ్యవసాయ అధి కారి వనిత ఆధ్వర్యంలో విశిష్ట సంఖ్య నమోదును శనివారం ప్రారంభించా రు. కార్యక్రమంలో రైతులకు వ్యవ సాయ సహాయ సంచాలకులు ఉమా కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు, రైతులు తెచ్చిన వివరాలతో విశిష్ట సంఖ్యను నమోదు చేయించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## దుర్గ సముద్రంలో స్వచ్ఛభారత్

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని తిరుపతి రూరల్‌మండలం దుర్గ సముద్రం పంచాయ తీలో శనివారం నిర్వ హించారు. పరిస రాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, పరిసరాల పరిశుభ్రతపై తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి నరసింహులు, ఎంపీటీసీ మునిశేఖర్, సచివాలయం సిబ్బంది, సంఘమిత్రలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాలలో జాహ్నవి ప్రతిభ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని పబ్లిక్ స్కూల్ నందు చదువుతున్న జాహ్నవి జేఈఈ మెయిన్ పరీక్షలలో 82% ఉత్తీర్ణత సాధించారని ఛైర్ పర్సన్ శాంతా నాగరాజ్ తెలిపారు. వారు మాట్లాడుతూ కుప్పం పబ్లిక్ స్కూల్‌లో ఎల్.కే.జీ నుండి పదవ తరగతి వరకు చదివిన కమతమూరు గ్రామానికి చెందిన వి.కే. బాలసుబ్రమణ్యం (రాము) కుమార్తె జాహ్నవి (రి.నెం 250310766305) జీ మెయిన్ పరీక్షల్లో 82% ఉత్తీర్ణత సాధించినందుకు ఛైర్ పర్సన్ శాంతా నాగరాజ్, ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.




# ఇష్టానుసారంగా సిమెంట్ రోడ్లు.. పట్టించుకోని అధికారులు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలో తెలుగు దేశంపార్టీ గ్రామ స్థాయి నాయకులు ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ సిమెంట్ రోడ్లు వేస్తున్నారు . ఇదంతా ఎక్కడో కాదు సూళ్లూరుపేట మండల పరిధిలోని కోట పోలూరు పంచాయితీలో ప్రెసిడెంట్, సెక్రటరీ, అనుమతులు లేకుండా ఓ ప్రేవేట్ లేఅవుట్‌లో సుమారు 150 మీటర్లుసిమెంట్ రోడ్డు వేయడం జరిగింది. అదే విధంగా ఇలు పూరు పంచాయితీలో కూడా ఇదే విధంగా రోడ్లు నిర్మాణానికి అనుమతి లేక పోవడంతో సర్పంచ్ టి.కిష్టయ్య, అభ్యంతరం వ్యక్తం చేస్తూ యం.పి.డి ఓ కూడ ఫోన్ చేయడం జరిగింది. అదే విధంగా ఉగ్గ మూడి పంచాయితీ లో అయితే ఓ నాయకుడు మాయాజాలంతో తన పొలం వద్దకు సిమెంట్ రోడ్డు వేయడం విశేషం. ఇంత జరుగుతున్న అధికారులు చోద్యం చూస్తూ . ఉండి పోతున్నారు. కూటమి ప్రభుత్వం పంచాయితీ ల అభివృద్దే లక్ష్యంగా నిదులు మంజూరుచేస్తుంటే దాన్ని నాయకుల స్వార్థంతో మేము ఇంతే అంతా మా ఇష్టం అంటూ వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిపై పార్టీ నాయకులు, అధికారులు, చొరవ తీసుకొని ప్రజలకు అవసరమైన చోట రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



## స్వచ్ఛ్ ఆంధ్ర -స్వచ్ఛ దివస్

**వెంకటగిరి, మేజర్ న్యూస్:** వెంకటగిరి పురపాలక సంఘం త్రిభువని సెంటర్ నందు వెంకటగిరి ప్రథమ పౌరురాలు మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ ఆధ్వర్యంలో "స్వచ్ఛ్ ఆంధ్ర -స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.భానుప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నెలా 3వ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం, అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్ది, దేశంలోనే అగ్రగామిగా నిలపాలని లక్ష్యంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ ఉద్యమం రాష్ట్రంలో కూడా విజయ వంతంగా అమలవుతోందని, ఈ దిశగా ప్రభుత్వ చర్యలు మరింత బలోపేతం అవుతాయని 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమ రాష్ట్రం పరిశుభ్రతలో అగ్రస్థానంలో నిలుపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్,5వ వార్డు కౌన్సిలర్ నారి శేఖర్,7వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి,12వ వార్డు కౌన్సిలర్ గోపాలకృష్ణ వెంకటగిరి పురపాలక సంఘం సిబ్బంది, సచివాలయం సిబ్బంది,శానిటేషన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# రేణిగుంట చేరుకున్న ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం ఏ.పి.ఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణ రావుగౌడ్. శనివారం విమానాశ్రయం చేరుకున్న ఈయనకు శ్రీ బాలాజీ తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం నాయకులు స్వాగతం పలికారు. అనంతరం బస్సులు లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, అని గౌడ్ కల్లు గీత కార్మికులు కు వచ్చిన వైన్ షాపులు లో అక్రమంగా బినామీ గా ఉన్న వారిని గుర్తించి వాటిని తొలగించాలి అని ఆర్టీసీలో నిరుద్యోగులు కు ఉద్యోగాలు త్వరగా పూర్తి చేయాలి అని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మోహన్ గౌడ్, కేతే నారాయణ గౌడ్, తిరుక్కాల పురుషోత్తం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పర్వాతాల చంద్రశేఖర్ గౌడ్, శ్రీరాములు గౌడ్,రాజశేఖర్ గౌడ్, ఆనంద్ గౌడ్, ఢిల్లీప్ గౌడ్, యువ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# అలుపెరగని అమ్మ కుతూహలమ్మ

**రాష్ట్ర, జాతీయస్థాయిలో తనకంటూ గుర్తింపు సాధించుకున్న డాక్టర్ అమ్మ**

**ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న కుతూహలమ్మ**

**మంత్రి పదవులకు వన్నెతెచ్చిన గుమ్మడి కుతూహలమ్మ**

**ఘనంగా గుమ్మడి కుతూహలమ్మ ద్వితీయ వర్ధంతి**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో డాక్టర్ గుమ్మడి కుతూహలమ్మ పేరు వినని వారు ఉండరు. రాజ కీయాలు అంటేనే ముందుగా కుతూహలమ్మ పేరు వినిపించేది. చిత్తూరు జిల్లాలో గుమ్మడి కుతూహ లమ్మ తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకు న్నారు. ప్రకాశం జిల్లాలో జన్మించినప్పటికీ వైద్య విద్యనుచిత్తూరు జిల్లా తిరుపతిఎస్వీ వైద్యశాలలో చేపట్టారు. వైద్యవిద్యలో రాణించి వైద్యులుగా పేరు సంపాదించుకున్నారు. డాక్టర్‌గా రాణిస్తూ జిల్లా రాజకీయాలపై ఆసక్తిని పెంచుకుని జిల్లా యువ జన కాంగ్రెస్ కార్యకర్తగా రాజకీయ అరంగేట్రం చేశారు. 1980 నుంచి 1983 సంవత్సరం వరకు చిత్తూరు జిల్లాపరిషత్ చైర్మన్‌గా కొనసాగుతూ జిల్లాకు తనదైన రీతిలో సేవలందించారు. 1985 లో వేపంజేరి నియోజకవర్గము నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. 1989, 1999, 2004లో వేపంజేరి నియోజక వర్గం నుండి డాక్టర్ కుతూహలమ్మ విజయం సాధించారు. అనంతరం జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో గంగాధర నెల్లూరు నియోజక వర్గం నుండి 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి జిల్లాలో ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక దళిత నేతగా ఆమె రికార్డును సృష్టించారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేసి జిల్లాకు సుపరిచితులైన వ్యక్తిగా మిగిలిపోయారు. 2019లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం డాక్టర్ కుతూహలమ్మ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 2023 ఫిబ్రవరి 15న డాక్టర్ కుతూహలమ్మ తుది శ్వాస విడిచారు. ఆమె మరణించినప్పటికీ ఆమె జ్ఞాపకాలను జిల్లా ప్రజలు నెమరు వేసుకుంటున్నా రంటే అతిశయోక్తి కాదు. ఏది ఏమైనప్పటికీ డాక్టర్ గుమ్మడి కుతూహ లమ్మ ద్వితీయ వర్ధంతిని శనివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుపు కోవడం చెప్పుకోదగ్గ విషయం. గుమ్మడి కుతూహలమ్మ పేరువినగానే టక్కున ప్రజలకు గుర్తుండే విధంగా మిగిలి పోవడం ఆమెకు ఆమె సాటి.



## ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయలను వెంటనే చెల్లించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి తెలిపారు. శనివారం తిరుపతి అంబేద్కర్ భవనంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా ఉపాధ్యాయులకు రావలసిన కరువు భత్యం బకాయిలను చెల్లించడం లేదని వాపోయారు. వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు పిల్ల పాల్యం మునిరత్నం, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి దామోదరం, నాయకులు జగదీష్, రంగయ్య, సుభాష్, గోపి, కిట్టున్న, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు దుర్మరణం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పూతలపట్టు 71వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులలైన ఇద్దరు సాఫ్టేర్ ఉద్యోగులు దుర్మరణం చెందిన ఘటన మండలంలోని దొడ్లవారిమిట్ట జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.స్థానికుల సహాయంతో సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె.నాగ రాజు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని దొడ్లవారిమిట్ట జాతీయ రహదారి వద్ద ఆగి ఉన్న లారిని తిరుమల నుండి హైదరాబాద్ వెళ్తున్న కార్ అతి వేగంగా వచ్చి ఢీ కొంది. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో కార్‌లో ప్రయాణిస్తున్న భార్యభర్తలు మాధవ్ కృష్ణ (48),సరిత సుమంగళి (43) అక్కడికక్కడికే మృతి చెందారు.మృతి చెందిన వారు తెలంగాణ వాసులుగా గుర్తించారు. పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాలను నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మృతి చెందిన దంపతులకు ఒక కుమారుడు కలరు.



## స్వచ్ఛభారత్ సేవా అవేర్నెస్ ప్రోగ్రాం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీ నందు శనివారం (స్వచ్ఛత హి) స్వచ్ఛ భారత్ సేవ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలన్నారు. ఇంటి పరిసరాలలో, అదేవిధంగా వీధులలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం ప్లాస్టిక్ వేయకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, ఎంపీటీసీ బుజ్జమ్మ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బిరుదాల భాస్కర్ రెడ్డి, సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సిబ్బంది యోగానంద రెడ్డి, నాయకులు కేశవులు శెట్టి, సిద్ధారెడ్డి, చెంచు రెడ్డి, సుబ్రహ్మణ్యం, పద్మావతి, సులోచన, రాణి, రమణమ్మ, జయ చంద్ర రెడ్డి, వెంకటేష్ నాయుడు, మనోహర్, శ్రీను, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపల్లెలో కార్డెన్ సెర్చ్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లెలో పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తన సిబ్బందితో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో, పలమనేరు రూరల్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్ ఆధ్వర్యంలో పెద్దపంజాణి ఎస్సై, స్టేషన్ సిబ్బంది నాగిరెడ్డిపల్లెలో కార్డెన్ సెర్చ్‌లో భాగంగా అనుమానాస్పద కొత్త వ్యక్తుల సమాచారం పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులకు చెప్పారు. రికార్డులు లేని ఐదు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు. వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ రికార్డ్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలి, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, బాల్య వివాహాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ సహదేవి తెలిపారు.




## పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎండీ కె.సంతోష రావు మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలోనూ పరిశుభ్రత కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. స్వచ్ఛతలో భాగంగా తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసర మన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ అంశంపై ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసి) వై.లక్ష్మీ నరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ డి.ఎస్.వరకుమార్, జనరల్ మేనేజర్లు సి.ప్రసాద్, ఎం.కృష్ణారెడ్డి,సిహెచ్. రామచంద్ర రావు, డి.సురేంద్ర రావు, యం.మురళి కుమార్ పాల్గొన్నారు.



## పరిశుభ్రత కోసమే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంతో పల్లెలు పరిశుభ్ర వాతావరణంతో పాటుగా అహ్లాదకరమైన రీతిలో ఉంటాయని ఎంపీడీఓ ప్రమీల రాణి, పునబాక పంచాయతీ కార్యదర్శి మధు మోహన్ దాస్ అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ నిర్వహించాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని పునబాక పంచాయతీ వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ సచివాలయాల వద్ద అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ సంయుక్తంగా బారీ ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రగా మారుతుందన్నారు. అనంతరం పారిశుధ్య నిర్వహణలో లోపాలు తలెత్తకుండా పల్లెలను పరిశుభ్రతకు నెలవుగా మారుస్తామని ప్రతిజ్ఞలు చేశారు. అంటువ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలు అధ్వానంగా ఉన్నచోట స్థానికులతో కలిసి అధికారులందరూ చీపుర్లను చేతబట్టి పారిశుధ్య చర్యలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లింగం నాయుడు, హరి నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రతి రైతుకు ఫార్మర్ రిజిష్టర్ చేయించుకోవాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిష్టర్ చేయించుకోవాలని ఫార్మర్ రిజిస్ట్రీతో రైతులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఓజిలి మండలం వ్యవసాయ శాఖ అధికారిణి విజయలక్ష్మి తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ మండల వ్యవసాయాధికారిణీ విజయలక్ష్మి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తామని పేర్కొన్నారు. భూమి గల రైతు, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించే వారు అర్హులన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీతో రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య చేసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూఆధారిత చెల్లింపులు, పంటల బీమా, పంట నష్టపరిహారం, వడ్డీ రాయితీ, వ్యవసాయ పనిముట్లు, ఫార్మర్ రిజిస్ట్రి నెంబరు ఉన్న వారు పొందవచ్చని పేర్కొన్నారు. భూమి కలిగిన ప్రతి రైతు తమ వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకుని ప్రభుత్వం నుంచి లబ్ధిపొందాలని మండల వ్యవసాయాధికారిణీ విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో ఈనెల 28వ తేదీలోపు ఫార్మర్ రిజిస్ట్రీతో రైతులకు ప్రత్యేక గుర్తింపు చేసుకోవాలని ఆమె రైతులను కోరారు.



## ప్రతిరైతు తప్పని సరిగా రిజిస్టర్ చేయించుకోండి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రతిరైతు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావ్ తెలియజేశారు. రైతుసేవా కేంద్రాలలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయడంతో పాటు అర్హులైన రైతులం దరికీ ప్రభుత్వ పథకాలను అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫార్మర్ పోస్టర్ రిజిస్ట్రేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా ప్రతి రైతుకు 11 అంకెలతో కూడిన విశిష్ట గుర్తింపు నంబర్‌ను కేటాయించడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రతి రైతు మీ యొక్క రైతు సేవా కేంద్రం వద్ద రైతు గుర్తింపు కార్డు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులుకు మాత్రమే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభ వ నగదు జమకావడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, 1బి, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## రైతులందరూ విశిష్ట సంఖ్యాకార్డు తప్పనిసరిగా తీసుకోవాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఎంఎం విలాసం పంచాయతీ మునిరెడ్డి కండిగలో న రైతులందరూ ప్రభుత్వం అందించే విశిష్ట సంఖ్య కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని చిత్తూరు ఏడీఏ ఉమాపురం మండలం ఎంపీడీఓ రాధారాణి తెలిపారు. మాట్లాడుతూ భారతదేశంలో రైతులందరికీ దేశమంతటిలో ఒకే సంయుక్త రైతు డిజిటల్ గుర్తింపు కార్డు (రైతు విశిష్ట సంఖ్య కార్డు) పంపిణీని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నేపథ్యంలో రైతులందరూ రైతు విశిష్ట సంఖ్యాకార్డును కలిగి ఉండాలి కాబట్టి లేకుంటే ప్రభుత్వం అందించే ఏ పథకానికి రాయితీలకు అర్హులు కారని తెలిపారు. అందువలన రైతులందరూ స్థానిక రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు. ఆధార్ పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ అనుసంధానం అయిన ఫోన్ నెంబర్ ఉన్న సెల్‌ఫోన్తో ఈనెల 28వ తేదీ లోపు సంప్రదించాలని తెలిపారు. రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య లేకుంటే ప్రభుత్వ పథకాలైన పంటల బీమా పిఎం కిసాన్ యోజన పంటల నష్టపరిహారం అన్నదాత సుఖీభవ వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీ ఎరువులు విత్తనాలపై పొందే రాయితీ వంటివి పొందడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అందువలన ప్రతి రైతు అందుబాటులో ఉన్న ఆర్‌బికే సెంటర్లలో రైతులు వెళ్లి గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి హేమలత సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# పోలీసుల లీలలపై.... అంతా గప్‌చిప్

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపణలు ఉన్నాయి. ఆ ఉదాసీనతే ఇపుడు ఆ భూముల్లో జామాయిల్ చెట్లు అక్రమంగా నరికి తరలించినా నిందితులను గుర్తించడంలో కాలయాపన చేస్తున్నారు. కలప నరుతున్న సమయంలో పోలీసులు అక్కడకు వెళ్లి కలప లోడ్ చేసిన లారీతోపాటు రెండు ఖాళీ లారీలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినా నింది తులను గుర్తించడంలొ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికితోడు పట్టుకున్న లారీలను రెండో కంటికి తెలియకుండా వదిలేసినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ దందాలో పెద్ద ఎత్తున సాగిన లాబీ కారణంగానే కూలీలు, లారీల సిబ్బంది ఉన్నా విచారణ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు అంటూ కేసు నమోదు చేసుకుని సాగ తీస్తున్నట్లు తెల్సింది. కలప అక్రమ నరికివేతలో కూలీలను పిలిచిన వెంకయ్యను కాని లారీలను రప్పించిన వ్యక్తి ఎవరని సిబ్బందిని విచారించినా అసలు వ్యక్తులు బయటకు వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యవహారంలో సిఐడి అధికారులు కూడ స్పందించక పోవడం వెనుక పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి, అదే మాదిరి సైదాపురం, గూడూరు మండలాల నుంచి ఇతర రాష్ట్రాల బిల్లులతో అక్రమంగా తరలుతున్న క్వార్ట్జ్ ఖనిజం లారీలను పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల సైదాపురం నుంచి ఖనిజం వెళుతున్న లారీని పట్టుకున్న పోలీసులు ఎటువంటి కేసులు నమోదు చేయకుండా రెండో రోజు వదిలేయడంలో పెద్ద ఎత్తున నగదు చేతులు మారి నట్లు విమర్శలు ఉన్నాయి. సంక్రాంతి సమయంలో ఊరూర కోడి పందేలు నిర్వహిం చుకునేందుకు అవకాశం ఇచ్చి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు విమర్శలు ఉన్నాయి. చిల్లకూరు, కోట, వాకాడు, మండలాల్లో సాగిన కోడి పందేలపై అప్పటి జిల్లా ఎస్పి ఆగ్రహం వ్యక్తం చేయడంతో కోట మండలం దొరువుకట్ట గ్రామం వద్ద కోడి పందేలు నిర్వహిస్తుంటే జూదరులను పట్టుకున్నట్లు అక్కడ నాయకులను బతిమాలి కొద్ది మందిని అరెస్ట్ చూపడం వెనుక పలు ఆరోపణలు ఉన్నాయి. స్వర్ణముఖి నుంచి ఇసుక ఇతర రాష్ట్రాలకు యధేచ్ఛగా రవాణ సాగుతున్నా పోలీసులు నెల మామూళ్లు దండు కుంటూ నిద్ర పోతున్నారని విర్శలు ఉన్నాయి. ఇటీవల వీళ్ల వ్యహార శైలిపై సబ్ కలెక్టర్ కూడ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెల్సింది. ప్రభుత్వం రీచ్‌కు అనుమతి ఇచ్చింది అక్కడ నుంచే తీసుకెళ్లాలి అంటూ తమ గ్రామాల పరిధిలో దగ్గరగా ఇసుక తీసుకెళుతున్న వారిని పోలీసులు బెదిరించినట్లు తెల్సింది. దీనిపై పలు గ్రామాల ప్రజల నుంచి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు పోలీసు ఉన్నతాధికారులతోనూ మాట్లాడినట్లు సమాచారం. ఇక జూదం ఈ ప్రాంతంలో నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నట్లు పోలీసులకు కాసులు గల గల లాడిస్తున్నాయి. చిల్లకూరు వద్ద నిర్వహిస్తున్న గొర్రెల సంత వద్ద జూదం నిర్వహించే వ్యక్తులను చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ ప్రతి వారం లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు వసలూ చేసుకుంటున్నారు. ఇక్కడకు వచ్చి జూదంలో బాధితులైన రైతులు ఇచ్చే ఫిర్యాదులను పట్టించు కోవడం లేదంటే వీరి నిర్లక్ష్యం "ఖరీదు" తెలుస్తుంది. కోడి పందేల వద్ద జూదం నిర్వహించేందుకు ఒక రేటు...తిరునాళ్ల వద్ద జూదంకు ఒక రేటు వంతున పోలీసులు మామూళ్లు దండుకుంటున్నారు. జాతీయ రహదరిపై నుంచి నివాస గృహాల్లో వ్యభిచారం చేసుకునేందుకు ఒక రేటు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నట్లు విర్శలు ఉన్నాయి. సంవత్సరాల తరబడి ఈ ప్రాంతంలోని స్టేషన్‌లలో బదిలీలు..మెమోలుపై ఉంటూ జిడిలుగా ఉన్న సిబ్బంది కనున్నల్లోనే అడ్డగోలు వ్యవహారాలు సాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.,దీనికతోడు ఇక్కడకు కొత్తగా వచ్చిన అధికారులనూ తప్పుదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికితోడు ఈ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలు, సిబ్బంది వ్యవహార శైలిపై ఎప్పటికప్పుడు ఎస్‌బి నివేదికలు ఇస్తున్నారా... ఇస్తున్నా ఉన్నతిధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార అన్నదానిపై స్పష్టత లేకుంది. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు ఈ ప్రాంతం వ్యవహారాలపై దృష్టి నిలిపి బాధితులకు ధైర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వ్యర్థాల నిర్వహణలో దేశంలో ఇతర ఆలయాలకు టీటీడీ ఆదర్శంగా నిలుస్తుంది

**స్వచ్ఛత నాగరికతకు ప్రతిబింబం**

**భక్తులందరూ స్వచ్ఛ తిరుమలకు సహకరించాలి**

**టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి**



**తిరుమల, మేజర్‌న్యూస్:** రాబోయే కాలంలో వ్యర్థాల నిర్వహణలో టీటీడీ దేశంలోని ఇతర దేవాలయాలకు ఆదర్శంగా నిలుస్తుందని టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని లడ్డూ కౌంటర్ వద్ద శనివారం టీటీడీ అధికారులతో కలిసి ఆయన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత అనేది నాగరి కతకు, సంస్కృతికి ప్రతిబింబమని, ఎక్కడైతే స్వచ్ఛత బాగుంటుందో అక్కడ పరిపాలన, క్రమశిక్షణ బాగున్నట్లు అనే నానుడి ఉందన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ తిరుమల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమలలో స్వచ్ఛత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. తిరుమలలో 24 గంటల పాటు 1200 మంది సిబ్బంది నిరంతరంగా పరిశుభ్రత కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. టీటీడీ ఆరోగ్య విభాగం ఎప్పటికప్పుడు పారి శుద్ధ్యాన్ని పర్యవేక్షిస్తోందన్నారు. తిరుమలలో గత ఏడు నెలలుగా వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. తిరుమల డంపింగ్ యార్డులో పేరుకుపోయిన 2లక్షల టన్నుల చెత్తను ఎరువుగా మార్చినట్లు తెలిపారు. మరో 40వేల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను రాబోయే రెండు నెలల్లో పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు. తిరుమలలో రోజుకు 78 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్త ప్రోగవుతోందన్నారు. తిరుమలలో ఏర్పాటు చేస్తున్న ఐఓసీఎల్ ప్లాంట్ ద్వారా జూన్ నెల నుంచి 45 మెట్రిక్ టన్నుల తడి చెత్తతో 1.5 మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉత్పత్తి చేసి తిరుమల లోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో వినియోగించు కోనున్నట్లు వెల్లడించారు. తిరుమలలో రథ సప్తమి రోజున భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాల్లో పారిశుద్ధ్యంపై 97శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. భారీగా వ్యర్థాలు ప్రోగైనప్పటికీ మరు క్షణంలోనే చెత్తను తొలగించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని, భక్తులందరూ టీటీడీ సూచనలను పాటించి క్రమశిక్షణతో చెత్తను వేరు చేసి సూచించిన చెత్త కుండీలలో వేస్తే పారిశుద్ధ్య సిబ్బందికి పని చేయడం సులువవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, ఈఈ1 సుబ్రమణ్యం, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, యూనిట్ ఆఫీసర్ త్యాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెత్త దిబ్బలను తొలగించి వాటి స్థానంలో మొక్కలు పెంచాలి : డీఎల్పీఓ

**సత్యవేడు, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త దిబ్బలను తొలగించి వాటి స్థానంలో చెట్లు పెంచాలని సులూరుపేట డిఎల్పిఓ రవీంద్రబాబు కోరారు. శనివారం కాలమనాయుడుపేట సత్యవేడు పట్టణంలో ఎంపీడీటో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు జయ,మంజుల రమేష్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎల్పిఓ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఇందులో ముఖ్యంగా పిచ్చి మొక్కలను తొలగించడం,చెత్తను తొలగించడం వంటి పనులు చేయాలన్నారు. తద్వారా సేకరించిన పొడి చెత్తను తడి చెత్తను వేరు చేసి బృందావనాలకు తరలించాలన్నారు.ఆయా బృందావనాల్లో వర్మీ కంపోస్టు తయారుచేసి రైతులకు అతి తక్కువ ధరకు విక్రయించాలన్నారు.దీంతోపాటు వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేసి సురక్షితమైన తాగునీటిని కుళాయిల ద్వారా సరఫరా చేయాలన్నారు.మురుగు కాలువలు ఉన్నచోట చెత్త పేరుకు పోకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులపై ఉందన్నారు. పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు భద్రత కిట్లు అందజేయా లన్నారు.పైగా తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే ప్రక్రియపై గ్రీన్ అంబాసిడర్లకు అవగాహన కల్పించాలన్నారు.ఇందులో భాగంగా తడి చెత్తకు గ్రీన్ డస్ట్ బిన్,పొడిచెత్తకు ఎరుపు డస్ట్ బిన్ వినియోగించాల న్నారు. తదనంతరం స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా కాలమ నాయుడుపేటలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఎల్పిఓ రవీంద్ర బాబు సత్యవేడు పట్టణంలోని బృందావనాన్ని సందర్శించి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విస్తరణ అధికారి తరుణాక్ష రెడ్డి,సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్,హరీష్, ఉపాధి ఏపీవో కృష్ణయ్య,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటేశ్వరి, పలువురు సంఘమిత్ర పాల్గొన్నారు.



# పనితీరు., సేవకు పట్టం కట్టిన కేంద్ర ప్రభుత్వం

**జాతీయ కమిటీల్లో సభ్యునిగా**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు అరుదైన అవకాశం**

**ఎంపీ దగ్గుమళ్ళకు సర్వత్రా హర్షం**

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర ప్రభుత్వం కర్తవ్యం నిర్వహణలో చేస్తున్న సేవలను గుర్తించి ఆయన్ను జాతీయస్థాయిలో పలు పదవులను అందించారు. ప్రసాదరావు పనితీరును, సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నేషనల్ కమిటీల్లో సభ్యునిగా ఎంపిక చేసి, గురుతర బాధ్యతను చిత్తూరు ఎంపీ పై పెట్టింది. తాజాగా జాతీయ ఇన్కమ్ టాక్స్ బిల్లు సెలెక్టెడ్ కమిటీలో పనిచేసే అవకాశం కల్పించింది. ఇదంతా ఒక ఎత్తైతే.. ప్రసాదరావు సామర్థ్యాన్ని ఎప్పుడో గుర్తించిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తూరు పార్లమెంటు అభ్యర్థిగా బరిలో దింపి .., 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ఏపీ సీఎం చంద్రబాబు అందించిన ప్రోత్సాహంతో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ప్రసాదరావు, లోక్‌సభలో చిత్తూరు ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసి, అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ఎంపీల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం హామీలు, రాష్ట్ర హక్కులు ప్రయోజనాల కోసం ఏపీవాణిని పార్లమెంటులో వినిపించి



ఫలితాలను రాబడుతున్నారు. అలాగే తనను అధిక మెజారిటీతో గెలిపించిన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజల సమన్వయంతో ప్రజాసంక్షేమం, ఉమ్మడి జిల్లాల ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా ఉన్న దగ్గుమళ్ళ ప్రసాదరావు పరిపాలన దక్షతను, ప్రతిభను, నైపుణ్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం..., ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో.., జాతీయ కమిటీలలో సభ్యునిగా ఎంపిక చేసింది. సుమారు ఐదు కేంద్ర కమిటీలలో మెంబర్గా స్థానం కల్పించి, ఆయన పరిపాలన అనుభవాన్ని దేశ సేవకు వినియోగించాలని సంకల్పించింది. జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు, జాతీయ ఫార్మా ఎరువులు, రసాయనాల స్టాండింగ్ కమిటీ సభ్యులు, జాతీయ సోషల్ జస్టిస్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖలో కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా, కొత్తగా ప్రవేశపెట్టిన ఆదాయపన్ను బిల్లు ఎంపిక కమిటీలోసభ్యునిగా, కేంద్ర రైల్వే కన్సల్టేటివ్ కమిటీల లో పనిచేసే అవకాశాన్ని కల్పించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఐదు జాతీయ కమీటీలలో పనిచేసి అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. తెలుగుజాతి కీర్తిని ఇనుమడింప జేసారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేసే దిశగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. కష్టేఫలి అనే నానుడికి సార్థకత చేకూర్చారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116